క్లుప్తంగా

నేడు చండీ, కాలభైరవ హోమాలు

సీతంపేట: బహుళ అష్టమి సందర్భంగా అక్కయ్యపాలెం లలితాపీఠంలో గురువారం ఉదయం 9.30 గంటలకు చండీ హోమం, సాయంత్రం 7 గంటలకు కాలభైరవ హోమం జరుగుతుందని పీఠం మేనేజర్ మన్నవ కృష్ణ సేన్ తెలిపారు. పాల్గొనదలచిన వారు పీఠం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

మ్యాన్‌హోల్ లీక్



లీకవుతున్న యూజీడీ మ్యాన్‌హోల్

సీతంపేట: జీవీఎంసీ 26వ వార్డు రామకృష్ణానగర్ రోడ్డులో జగ్గారావు బ్రిడ్జి సమీపంలో కూరగాయల బజారు వద్ద యూజీడీ మ్యాన్‌హోల్ లీకవుతోంది. మురుగు నీరు రోడ్డెక్కి ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు, బజారుకు వచ్చే వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తే రూ.1035 ఫైన్



స్టాపర్స్ ఏర్పాటు చేస్తున్న ఎస్‌ఐ రామ్మూర్తి

సీతమ్మధార (విశాఖ ఉత్తర): రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తే రూ.1035 ఫైన్ వేస్తామని ద్వారకా ట్రాఫిక్ ఎస్‌ఐ రామ్మూర్తి హెచ్చరించారు. మంగళవారం సత్యం జంక్షన్ నుంచి రామాటాకీస్‌కు వెళ్లే మార్గంలో స్టాపర్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలు వేగంగా నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు.

భక్తిశ్రద్ధలతో స్కంద షష్టి పూజలు



ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యస్వామి

కంచరపాలెం: స్థానిక ఊర్వశి జంక్షన్ కూడలి రవీంద్రనగర్‌లోని సుబ్రహ్మణ్యస్వామి ఏకాంత ఆలయంలో చైత్రమాస శుద్ధ షష్టి మంగళవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరవణ ట్రస్ట్ చైర్మన్ దేవాల రాజు ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యస్వామికి స్కంద షష్టి పూజలు చేశారు.

అష్టోత్తర శత కలశాభిషేకం, సహస్రనామం, విభూది, పుష్పాలతో అర్చనలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

రేపు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మురళీనగర్: మద్రిపాలెం సెక్షన్ గ్రీన్‌గార్డెన్స్ 11కేవీ ఫీడరు నిర్వహణ పనులు కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ బీకే నాయుడు తెలిపారు. పార్వతీనగర్, హుస్సేన్ నగర్, పంజాబ్ హోటల్ కూడలి, గ్రీన్ గార్డెన్స్, సాయినగర్ ప్రాంతాల్లో ఆరోజు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

పూలే సిద్ధాంతాలు అనుసరణీయం



నివాళులు అర్పిస్తున్న దళిత సేన నాయకులు

సీతమ్మధార: వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి నెడ్‌క్యాప్ చైర్మన్, ఉత్తర సమన్వయకర్త కేకే రాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ సామాజిక అసమానతలను ఛేదించిన మహా మనిషి పూలే అని అన్నారు. పూలే ఆలోచనలు, సిద్ధాంతాలు నేటితరానికి ఆదర్శమన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, ఆళ్ల లీలావతి, రెయ్యి వెంకటరావు, కేపీఎస్ శశికళ, పేడాడ రమణికుమారి, వార్డు అధ్యక్షులు పీలా వెంకట లక్ష్మి, నీలి రవి, యువజన విభాగం జోనల్ ఇంచార్జి సునీల్, యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివగణేష్, నార్త్ బీసీ సెల్ ప్రెసిడెంట్ గంగా మహేష్, జేసీఎస్ మండల అధ్యక్షుడు బులుసు జగదీష్, అమర్‌రెడ్డి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పూలే అడుగుజాడల్లో నడవాలి

కంచరపాలెం: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు పేర్కొన్నారు. కంచరపాలెం దళితసేన కార్యాలయంలో రాంజీ అభ్యుదయ సేవా సంఘం, దళిత సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు సంయుక్త ఆధ్వర్యంలో పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్.నాగమణి, గొల్లమాల మీన, పుచ్చా కామేశ్వరరావు, సీతారామ్, కె.శ్రీనివాస్‌రావు, పి.ఝాన్సీ, మల్లికార్జునరావు, రామారావు, ఎస్.గోపి పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ తదితరులు

ఘన నివాళి

మద్రిపాలెం: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు 50వ వార్డు కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక అసమానతలను ఛేదించిన మహా మనిషి జ్యోతిరావు అని అన్నారు. పూలే సిద్ధాంతాలు, ఆలోచనలు నేటి తరానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు విజయ్‌కుమార్, మండల కన్వీనరు పైడి కృష్ణారావు మాస్టర్, సచివాలయ కన్వీనర్లు సనపల నారాయణ స్వామి, పప్పల సునీత, పాతపట్నం రామ్మోహన్, సనపల సరోజ, వరదరాజులు, దాలినాయుడు, కె.రామకృష్ణ, పేడాడ సంతోష్, పూజారి రాము, గృహసారథులు ప్రసాద్, సుజాత, కార్యకర్తలు పాల్గొన్నారు.

51వ వార్డులో..

51వ వార్డులో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు 51వ వార్డు కార్యాలయంలో మంగళవారం పూలే చిత్రపటానికి వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతీరావ్ పూలే సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడన్నారు. ఈ కార్యక్రమంలో బి.తిరుమలరావు, మెట్ట దమయంతి, కరిమిరెడ్డి శ్యామ్, పప్పల లక్ష్మణ్, సారిక, నూకరాజు, ధర్మవతి, గణేష్, రాణి, పైడిరాజు, మోహన్‌రావు, జగన్, దాలినాయుడు, అప్పలనాయుడు పాల్గొన్నారు.



జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నెడ్‌క్యాప్ చైర్మన్ కేకేరాజు

50వ వార్డులో..

మురళీనగర్: సామాజిక న్యాయం, మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేసి జ్యోతిరావు పూలే ఆశయాలు నెరవేరుద్దామని 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ పిలుపునిచ్చారు. ఆయన ఆధ్వర్యంలో 50వవార్డులో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.

సీతమ్మధార : పూలే సేవలు ఆదర్శనీయమని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కె.సంతోషరావు కొనియాడారు. పూలే జయంతి పురస్కరించుకొని మంగళవారం గురుద్వార్ దరి ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, ఏవీవీ సూర్యప్రతాప్, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎ.రవికుమార్, వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, ఓ.సింహాద్రి, శ్రీనివాసమూర్తి, రామచంద్ర ప్రసాద్, ఎం.రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఏపీఈపీడీసీఎల్ సీఎండీ సంతోషరావు



నివాళులర్పిస్తున్న 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తదితరులు

జీవీఎంసీ కమిషనర్‌కు సత్కారం



జీవీఎంసీ కమిషనర్ రాజా బాబును సత్కరిస్తున్న ఏసీపీ వెంకటేశ్వరరావు

సీతమ్మధార : జీవీఎంసీ కమిషనర్ రాజాబాబుకు పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ వెంకటేశ్వరరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జిల్లా కలక్టర్‌గా వెళుతున్న నేపథ్యంలో అభినందనలు తెలిపారు. గ్లోబల్ ఇన్వెస్టర్ సదస్సు, జీ-20 సదస్సు విజయవంతానికి రాజాబాబు ఎంతగానో దోహదపడ్డారని ప్రశంసించారు.

గుర్తింపు కార్డులకు సమీపిస్తున్న గడువు

మురళీనగర్ : వాకర్స్ క్లబ్ సభ్యులకు వాకర్స్ ఇంటర్నేషనల్ జారీ చేయనున్న బహుళ ప్రయోజనకర గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు సమీపిస్తున్నట్లు మురళీనగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి తెలిపారు. సభ్యులు తమ దరఖాస్తులను వాకర్స్ పార్కులోని క్లబ్ కార్యాలయంలో గురువారం లోగా సమర్పించాలని సూచించారు. దరఖాస్తులు కార్యాలయంలో అందుబాటులో ఉంచామని ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు, సాయంత్రం 5గంటల నుంచి 7గంటల వరకు కార్యాలయం పనిచేస్తుందన్నారు. కార్డులు కావాల్సిన వారు రూ.50లు సాధారణ రుసుం, ఒక ఫొటో తీసుకుని వచ్చి నేరుగా దరఖాస్తు సమర్పించాలని చెప్పారు.

రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా జగన్ పాలన

- వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కేకే రాజు
- 48వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

కంచరపాలెం : సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఉత్తర నియోజకవర్గ సమన్వకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు అన్నారు. జీవీఎంసీ 48వ వార్డు కంచరపాలెం పరిధి నీలకంఠనగర్, రామకృష్ణనగర్ ప్రాంతాల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. కొండవాలు ప్రాంతాల్లో పర్యటించి మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు వినతి పత్రాలు అందించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అధికారంలో ఉన్న ప్రభుత్వం నుంచి ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వాళ్ల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారన్నారు. మంచి పనులు చేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించేందుకు నారా లోకేష్ వాళ్ల తొత్తులు బయలు దేరారన్నారు.

కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇంచార్జి నీలి రవి, సీనియర్ నాయకుడు కర్రి రామారెడ్డి, జోన్-5 అధికారులు అర్చన, మోహన్, నాయకులు పి.పద్మ, నరేష్, శ్రీరామ్, నాగేంద్ర, కనక, డొప్ప శ్రీను, మహేష్, నాయుడు, అప్పారావు, రామ్‌నాయుడు, పార్వతి, ఉమా మహేష్, నవీన్, బాబ్జీ, వసంతల అప్పారావు, మణి, చిన్ని, గోపి, నవీన్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నీలకంఠనగర్‌లో సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేస్తున్న కేకే రాజు



కొండవాలు రామకృష్ణనగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న కేకే రాజు

రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు

సీతంపేట: జీవీఎంసీ 26వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 20 లక్షలతో శాంతిపురంలో డ్రైయిన్లు, కల్వర్టులు, చిన్నూరు మసీదులో టాయిలెట్లు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. వైఎస్సార్ సీపీ 26వ వార్డు ఇంచార్జి పీలా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్ రాజు, పార్టీ నాయకులు పోతు సత్యనారాయణ, బులుసు జగదీష్, ఐ.హెచ్.ఫరూఖి, సునీల్, బొడ్డేటి కిరణ్, నవాబు, పాండవ శ్రీను, ఏఈ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కె.కె.రాజు

16న లక్ష్మీ ప్రసన్న వేంకటేశ్వస్వామి కల్యాణం

సీతంపేట: ఈ నెల16వ తేదీ సాయంత్రం 6 గంటలకు అక్కయ్యపాలెం శ్రీనివాసనగర్‌లో శ్రీలక్ష్మీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ 17వ వార్షిక కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. ఈ మేరకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా 16వ తేదీ ఉదయం 6 గంటలకు శ్రీవారికి స్నపన తిరుమంజనం, పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, 10 గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యావచనం, రక్షా సూత్రబంధన, అర్చన, మంగళశాసనం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై ఎదురు సన్నాహ ఉత్సవం, అనంతరం శాస్త్రోక్తకంగా శ్రీవారి కల్యాణం నిర్వహించనున్నట్టు తెలిపారు. పాంచరాత్ర ఆగమ ప్రవీణులు ఆరవెల్లి సీతారామాచార్యులు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు గోపినంబాళ్ల వేంకట కూర్మాచార్యులు, పాంచరాత్ర ఆగమ పండితులచే అత్యంత వైభవంగా కల్యాణం జరిపిస్తామన్నారు.



అక్కయ్యపాలెం శ్రీనివాసనగర్‌లో శ్రీలక్ష్మీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి

అంబేడ్కర్ కృషి మరువలేనిది

సీతంపేట: భారతీయ శిక్షణా మండల్ ఆధ్వర్యంలో స్థానిక బీవీకే కళాశాలలో అంబేడ్కర్ జీవితం సామాజిక చింతన అను అంశంపై ప్రసంగ కార్యక్రమం జరిగింది. ప్రముఖ రచయిత డీవీ సూర్యారావు ప్రధాన వక్తగా మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేడ్కర్ గొప్ప మేధావి అని, భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన కృషి మరువలేనిదన్నారు. అధ్యయనం, నిర్మాణం, పోరాటం , సంఘటన, ఐక్యత ఆయన జీవన సూత్రాలని పేర్కొన్నారు. అంబేడ్కర్ జీవిత విశేషాలు, రాజ్యాంగ నిర్మాణం, అణగారిన జాతుల కోసం సాగించిన కృషి వివరించారు. శిక్షణ మండల్ ప్రాంత సంఘటన కార్యదర్శి సీహెచ్. సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కె.ఎస్.ఆర్.మూర్తి, బి. వెంకటరావు, టి.వి.బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

దృశ్యశ్రవణ వాహనాల ద్వారా అవగాహన

మద్రిపాలెం: రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా దృశ్యశ్రవణ వాహనాల ద్వారా ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. జ్ఞానాపురం, కంచరపాలెం మెట్టు, ఎన్ఏడీ జంక్షన్లలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం కంచరపాలెం సీఐ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో జ్ఞానాపురం నుంచి ఎన్ఏడీ వరకు ముఖ్య కూడళ్లలో రోడ్డు ప్రమాదాల దృశ్యాలను చూపిస్తూ అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటించాలని, హెల్మెట్ తప్పక ధరించాలని సీఐ అప్పారావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పాపారావు, అన్వర్ ఉల్‌హక్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాలపై వగాహన కల్పిస్తున్న సీఐ అప్పారావు

ఘనంగా పోలమాంబ మారువారం పండగ



ప్రత్యేక అలంకరణలో పోలమాంబ అమ్మవారు



క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

ఏయూక్యాంపస్: పోలమాంబ అమ్మవారి మారువారం పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం నుంచి పెదవాల్తేరుకు వెళ్లే మార్గంలో చిరువ్యాపారులు వివిధ దుకాణాలు ఏర్పాటు చేసి అలంకరణ, ఆట వస్తువుల విక్రయాలు జరిపారు. ఆలయ పరిసరాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

43వ వార్డులో 'జగనన్నే మా భవిష్యత్తు'



వేంకటేశ్వరకాలనీలో స్టిక్కర్ అతికిస్తున్న కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ



సింహగిరికాలనీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కన్వీనర్లు, గృహసారథులు

సీతంపేట: జీవీఎంసీ 43వ వార్డులో కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ ఆధ్వర్యంలో 'జగనన్నే మా భవిష్యత్తు ' కార్యక్రమం జోరుగా సాగుతోంది. వార్డులోని ఆరు సచివాలయాల పరిధిలో జరుగుతున్న కార్యక్రమంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. స్థానిక వేంకటేశ్వరకాలనీలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి కార్పొరేటర్ ఉషశ్రీ ఇంటింటికీ వెళ్లి సర్వే చేశారు. నాలుగేళ్లుగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ప్రజా మద్దతు సర్వేలోని 5 ప్రశ్నలకు సమాధానాలు అడిగి తెలుసుకున్నారు. మద్దతు తెలిపిన ఇంటి యజమానితో 82960 82960 నంబరుకు మిస్డ్ కాల్ చేయించారు. అనంతరం వారి అనుమతితో ఇంటికి, మొబైల్ ఫోన్‌కు స్టిక్కర్ అతికించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు , గృహసారథులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పలు సచివాలయాల పరిధిలో..

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డులో గల పలు సచివాలయాల పరిధిలో మంగళవారం చురుగ్గా జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 255, 256, 253 సచివాలయల పరిధి రామచంద్రనగర్, వాసుదేవనగర్, రైల్వే క్వార్టర్స్‌లోను, కొండవాలు ప్రాంతాలైన సత్యసాయినగర్, సింహగిరికాలనీ ప్రాంతాలలో ఆయా సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

మొరాయించిన వ్యాన్



సత్యం జంక్షన్ రోడ్డు మధ్యలో ఆగిపోయిన వ్యాన్

సీతమ్మధార: సత్యం జంక్షన్ రోడ్డు మధ్యలో వ్యాన్ మొరాయించడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. మద్దిలపాలెం నుంచి వెళ్తున్న వ్యాన్ సత్యం జంక్షన్ వద్ద సిగ్నల్ పడటంతో వ్యాన్ రోడ్డు సగ భాగంలో ఆగిపోయింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

డాబాగార్డెన్స్: నగరంలోని బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. రమేష్‌నాయుడు, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ఏఈవో వెంపలి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

13న సహస్ర తులసిపూజ

కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఈ నెల 13న సహస్ర తులసిపూజ నిర్వహించనున్నామని ఈవో రమేష్‌నాయుడు తెలిపారు.

ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలిచే భక్తులు పూజా రుసుం రూ.1500 చెల్లించి దంపతులు ఈ పూజలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

ఉద్యోగ సమాఖ్య నూతన కమిటీ

డాబాగార్డెన్స్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య విశాఖ జిల్లా నూతన కమిటీ ఏర్పాటైంది. జిల్లా అధ్యక్షుడిగా జేఎం నాయుడు (ఏపీపీటీడీ), ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్ ప్రధాన కార్యదర్శిగా జీటీవీ సుదర్శన్ పట్నాయక్‌ను నియమిస్తూ ఆ సంఘ రాష్ట్ర చైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖలో జరిగిన 70 అనుబంధ సంఘాల ఏపీజీఈఎఫ్ సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్న జిల్లా కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు. నూతన కమిటీలో కన్వీనర్‌గా ప్రొఫెసర్ పుల్లారావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కరుణాకర్‌రావు, ఉపాధ్యక్షులుగా నీలాపు శ్రీనివాస్, వేణుగోపాల్‌రెడ్డి, ఉమామహేశ్వరరావు, కార్యదర్శులుగా విష్ణుమూర్తి, భార్గవ్, వి. శ్రీను, హెన్నా, కోశాధికారిగా చిరంజీవి, ప్రచార కార్యదర్శులుగా శ్రీరామమూర్తి, అప్పలనాయుడు, కేఎల్ శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

17న సెయింట్ జోసెఫ్‌లో జాతీయ సెమినార్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ సిస్టర్ షైజీ

కంచరపాలెం: జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో 'యువత సమగ్రాభివృద్ధిలో విద్య, సాహితీ సంస్కృతుల పాత్ర'అనే అంశంపై తెలుగు, హిందీ, సంస్కృతం, ఇంగ్లీషు భాషల్లో సెమినార్ నిర్వహించనున్నారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ ఈ విషయం తెలిపారు. సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. కన్వీనర్, ద్వితీయ భాషా విభాగాల అధ్యక్షులు డాక్టర్ పీకే జయలక్ష్మి మాట్లాడుతూ ఈ సెమినార్ తమకెంతో ప్రతిష్టాత్మకం అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 9246362689, 7981032141 నంబర్లలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కో-కన్వీనర్లు డాక్టర్ సుధ, డాక్టర్ నిర్మల, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ దీప్తి, డాక్టర్ గౌరీనాయుడు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.